TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 24 శుక్రవారం, ఆగస్టు 07, 2026, పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 24 07-08-2026 (FRIDAY) PAGES: 4 RS : 5/-

### జీసీసీలకు తెలంగాణే

## బెస్ట్ డెస్టినేషన్



హైదరాబాద్, ఆగస్టు 6 : తెలంగాణకు 150 కొత్త జీసీసీలు 20 నెలల్లో రానున్నాయని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (వ్యాఖ్యానించారు. జీసీసీలతో 1.5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. (గురువారం) జేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా జేఎల్ఎల్ ఎంచుకుందని వెల్లడించారు. జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్ అని వివరించారు. ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. జాతీయ జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతం ఉందని చెప్పుకొచ్చారు.జీసీసీల విస్తరణలో వేగం పెరిగింది..హైదరాబాద్ కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42శాతమని మంత్రి తెలిపారు. హెల్త్‌కేర్, బయోటెక్, సెమీకండక్టర్లకు హైదరాబాద్ తొలి ఎంపిక అని వివరించారు. జేఎల్ఎల్ జీసీసీతో రెండేళ్లలో 1,600 ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు తెలంగాణ ఆకర్షణ కేంద్రమని వెల్లడించారు. ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీతో పెట్టుబడులకు కొత్త ఊపు వస్తోందని తెలిపారు. నైపుణ్యా భివృద్ధితో యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో జీసీసీల విస్తరణలో వేగం పెరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నుంచి తెలంగాణలో

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### - ఆగస్టు 15 నుంచి పంపిణీ చేస్తామన్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ :**రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ?కుమార్ ?రెడ్డి కీలక ప్రకటన చేశారు.కార్డులు ఎప్పుడు ఇస్తారు? : ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ ?రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ ?వివరించారు.1.05 కోట్ల కార్డుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చే తెలిపారు.మరో కీలక మైలురాయిగా నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



### జొన్న రైతులకు

## రూ.994 కోట్ల జమ

**హైదరాబాద్, ఆగస్టు 6 :**

జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందజేస్తున్నామని తెలిపారు.ఆధార్‌తో ఎరువుల కొనుగోలు.అమలును మరో పది జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువులను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఖీఖీ వ్యవస్థ చెక్ పెడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందజేయాలని సూచించారు.యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం..డ్రిప్‌ను ఏర్పాటు చేయడం ఆలస్యం కాకూడదని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతను మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గ శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.



### అణగారిన వర్గాల కోసం చివరి

## వరకూ పోరాటం చేస్తా



**హైదరాబాద్, ఆగస్టు 6:** సామాజిక న్యాయ తెలంగాణను తీర్చాదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు.సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని కవిత అన్నారు. తాను అగ్రవర్ణ కుటుంబంలో పుట్టినా, అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలకు చెందిన వారంతా కూడా బుద్ధుడి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కవిత డిమాండ్ చేశారు.

### ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి

## తెలంగాణ సీఎంగా ఉన్నారు



**సిద్దిపేట, ఆగస్టు 6:** సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చస్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.

### 'అసలు భారత చట్టాలు

## పాటిస్తున్నారా లేదా?'

**న్యూ ఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టును తాత్కాలికంగా తొలగించిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం మెటాపై విచారణను మరింత వేగవంతం చేసింది. భారత చట్టాల్ని అసలు కంపెనీ నిజంగా పాటిస్తుందా? అల్గారిథంలు ఎలా పనిచేస్తున్నాయి? భారత రాజ్యాంగం, చట్టాలకు అనుగుణంగా సరైన భద్రతా వ్యవస్థలు ఉన్నాయా? అనే అంశంపై మెటా గ్లోబల్ అధికారుల్ని కేంద్రం మరోసారి ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం రోజు మెటా గ్లోబల్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మెటా సాంకేతిక బృందంతో కూడా చర్చలు కొనసాగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మెటా అల్గారిథంలు, కంటెంట్ నియంత్రణ వ్యవస్థలో భద్రతా చర్యలపై అధికారులు వివరణ కోరారు. ఇదిలా ఉండగా మెటా క్షమాపణల్ని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే స్వాగతించారు. ఇది భారత చట్టాలు, రాజ్యాంగం, పార్లమెంట్ విజయం అని ఆయన అన్నారు.అంతకుముందు బుధవారం రోజు జరిగిన సమావేశంలో మోదీ ఫేస్‌బుక్ పోస్టును పొరపాటున తాత్కాలికంగా పరిమితం చేసినందుకు మెటా క్షమాపణలు తెలిపింది. అంతేకాకుండా చిన్నారులపై లైంగిక దాడులకు సంబంధించిన కంటెంట్, డీప్‌ఫేక్‌లు, డబ్బులు తీసుకొని కొన్ని కంటెంట్‌లకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాల్లో లోపాలపై కూడా విచారం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన మెటా గ్లోబల్ అఫైర్స్ హెడ్ జోయెల్ కాప్లాన్ లిఖితపూర్వక ప్రకటనలో మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మెటా తరఫున మోదీ పోస్ట్‌కు పరిమితులు విధించడంపై క్షమాపణలు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఆ క్షమాపణ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ తరఫున వచ్చిందని వెల్లడించారు. రోజుల్లోగా క్షమాపణ రాకపోతే సోషల్ మీడియా సంస్థలకు లభిస్తున్న చట్టపరమైన రక్షణ, మినహాయింపుల్ని ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించింది.




### అరుణాచల్ బార్డర్‌లో భారత్, చైనా ఆర్మీ మధ్య ఘర్షణ

**- మరోసారి వార్తల్లో నిలిచిన భారత్, చైనా మధ్య సంబంధాలు**

**అరుణాచల్:** భారత్- చైనా దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇండో- చైనా సరిహద్దులో ఉన్న అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని టాక్సింగ్ సర్కిల్ వద్ద భారత సైన్యం, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ఆర్మీ, డ్రాగన్ సైన్యం మధ్య ముఖాముఖి ఘర్షణ, ఉద్రిక్తతలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఈ దృశ్యాలు 2026 జులై 26 నాటివని సమాచారం.టాక్సింగ్, మాజా, గలేము, పోత్రాంగ్ సరస్సు, అసఫిలా సమీపంలోని ఇతర ప్రాంతాల్లో చైనా నిర్మాణ కార్యకలాపాలు చేపడుతోందని 'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' ఈ ఏడాది జూన్‌లో చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ వైరల్ క్లిప్‌లు మళ్లీ తెరపైకి వచ్చాయి.

### వైఎస్సార్సీపీ హయాంలో

## నామమాత్రంగా 'దిశ'



**అమరావతి, ఆగస్టు 6:**ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభి స్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా విని యోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగ మించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు.ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండి పడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం : అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారుల్ని చంద్రబాబు ఆదేశించారు.

## వైభవంగా వాసవిమాత అభిషేకం శాఖాంబరి అలంకారం, గోరింటాకు సంబరాలు



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని శ్రీ గడి మైసమ్మ దేవాలయంలో గురువారం వాసవిమాత అభిషేకం, కుంకుమార్చన, శాఖాంబరి అలంకారం, అనంతరం గోరింటాకు సంబరాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ కార్యక్రమాలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైనట్లు సంఘం అధ్యక్షురాలు రాగం సంగీత తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన శాఖాంబరి అలంకారం భక్తులను ఆకట్టుకుంది. పూజలు ముగిసిన అనంతరం అలంకరణలో ఉపయోగించిన కూరగాయలను ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు.

## సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు జవహర్‌నగర్ నుంచి భారీగా టీఆర్ఎస్ శ్రేణులు



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు జవహర్‌నగర్ నుంచి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తెలంగాణ రక్షణ సేన బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరిగే నర్సింహా కురుమ (గిఎన్ కె) ఆధ్వర్యంలో, జంగలి శ్రీనివాస్ కురుమ, మంగళంపల్లి తిరుపతి నాయకత్వంలో శ్రేణులు సభలో పాల్గొన్నారు. సామాజిక న్యాయం, బీసీల సాధికారత కోసం టీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్‌పై పోలీసుల దాడులు.. ఇద్దరిపై కేసులు




**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :-** రంగారెడ్డి జిల్లా మోకిల గ్రామంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లను రీఫిల్ చేస్తున్న వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా హనుమాన్ స్టీల్ షాపులో గ్యాస్ సిలిండర్లను రీఫిల్ చేస్తున్నట్లు గుర్తించి యజమాని మేఘ్వాల్ పరశురామ్ పై కేసు నమోదు చేశారు. అతని వద్ద నుంచి 30 చిన్న గ్యాస్ సిలిండర్లు మరియు 9 పెద్ద గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో ఇంద్రారెడ్డి నగర్‌లోని జై భవాని స్టీల్ సెంటర్లో తనిఖీలు నిర్వహించగా, 6 నకిలీ గ్యాస్ రెగ్యులేటర్లు మరియు 25 నకిలీ గ్యాస్ పైపులు లభించాయి.యజమాని గోవిందరామ్ పై కేసు నమోదు చేసారు. దీంతో సంబంధిత వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అక్ర మ గ్యాస్ రీఫిల్లింగ్, నకిలీ గ్యాస్ పరికరాల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలా ంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకోవడం ఆనందదాయకం



**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
**- బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 06:**షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి, పటేల్ రోడ్, నెహ్రూ నగర్ కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, కేశంపేట రోడ్ కాలనీలలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు రవీందర్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించి సుఖశాంతులు, ఆయురా రోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), అశోక్ యాదవ్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, జూపల్లి శంకర్, రాజేందర్ రెడ్డి, నాయకులు బాలరాజు గౌడ్, అందె జంగరాజ్, బాలాజీ, కావలి భాస్కర్, మురళీ యాదవ్, అంచ రాజు, జాన్, శేఖర్, ఆనంద్, అశోక్ యాదవ్, అందె కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్, నక్కల మహేష్, పేపర్ శివ, మహేష్ మాల, ఆంజనేయులు, కుమార్, నాని, గుండు అశోక్, నవీన్, చీపిరి సాయి, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, సతీష్, రఘు తదితరులు, కాలనీ పెద్దలు, మాహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సైధోనీ గడ్డ తండలో ఘనంగా తీజ్ ఉత్సవాలు పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సైధోనీ గడ్డ తండలో లంబాడీ సమాజానికి చెందిన పవిత్రమైన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు రమేష్ నాయక్, జీవన్ నాయక్‌ల ప్రత్యేక ఆహ్వానం మేరకు మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, లంబాడీ సోదర, సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తీజ్ పండుగ లంబాడీ సమాజం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ కుటుంబ శ్రేయస్సు, పంటల సమృద్ధి, సమాజ శాంతి కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్టమైన సంప్రదాయమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, లంబాడీ సమాజం తమ ఆచారాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.భారతీయ జనతా పార్టీ గిరిజనుల అభ్యున్నతి, వారి సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వారి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ రజిత దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు అర్చన శ్రీనివాస్ ముదిరాజ్, మహేశ్వరి రాజేష్, శారదా రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మేడిపల్లి డివిజన్ అధ్యక్షుడు జమ్మల ప్రభాకర్ రెడ్డి, తండ పెద్దలు, మహిళలు, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరియాలి తీజ్‌కు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

**- గోర్ బంజారా మహిళలకు సాంప్రదాయ దుస్తులు, ఆగస్టు 24న అధికారిక సెలవు ప్రకటించాలి.**
**- భూక్యా రాజ్యలక్ష్మి శోభన్ నాయక్ సీ.ఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి.**



**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :**హరియాలి తీజ్ ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని, గోర్ బంజారా మహిళలకు సాంప్రదాయ లంబాడి అద్దాల వేషధారణ దుస్తులను ప్రభుత్వ కానుకగా పంపిణీ చేయాలని గోర్ బంజారా సంస్కృతి సంప్రదాయ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు భూక్యా రాజ్యలక్ష్మి శోభన్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈ ఏడాది ఆగస్టు 24న జరిగే తీజ్ ప్రధాన వేడుకల సందర్భంగా అధికారిక సెలవు ప్రకటించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న హరియాలి తీజ్ పండుగ గోర్ బంజారా సమాజానికి అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన వేడుక అని భూక్యా రాజ్యలక్ష్మి శోభన్ నాయక్ పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ శ్రేయస్సు, పంటల సమృద్ధి, సమాజ ఐక్యత కోసం మహిళలు తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు ధరించే సాంప్రదాయ లంబాడి అద్దాల వేషధారణ ప్రపంచవ్యాప్తంగా గిరిజన కళా వైభవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ హస్తకళా సంప్రదాయాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ వంటి పండుగల సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక కానుకలు అందిస్తున్నట్లే, హరియాలి తీజ్ సందర్భంగా కూడా గోర్ బంజారా మహిళలకు సాంప్రదాయ దుస్తులను ప్రభుత్వ కానుకగా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో గిరిజన సంస్కృతి పరిరక్షణతో పాటు గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.
అదేవిధంగా ఆగస్టు 24న జరిగే తీజ్ ప్రధాన వేడుకలకు అధికారిక సెలవు ప్రకటించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది గోర్ బంజారా కుటుంబాలు ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తాయని, సెలవు ప్రకటించడం ద్వారా ప్రజలు పూర్తి స్థాయిలో వేడుకల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు.
తెలంగాణ అభివృద్ధిలో గోర్ బంజారా సమాజం అన్ని రంగాల్లో విశేష సేవలు అందిస్తోందని, హరియాలి తీజ్‌కు ప్రభుత్వ గుర్తింపు, సాంప్రదాయ దుస్తుల పంపిణీ, అధికారిక సెలవు వంటి నిర్ణయాలు గిరిజన సంస్కృతి పరిరక్షణలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తాయని భూక్యా రాజ్యలక్ష్మి శోభన్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జయశంకర్ ఆశయాల మార్గంలో కేసీఆర్..

**- కేసీఆర్ అభివృద్ధితోనే జయశంకర్ ఆశయ సిద్ధి.. 2028 తరువాత మళ్లీ మేమే..**
**- జయశంకర్ ఆశయాలను సంపూర్ణం చేస్తాం..**
**- షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్**





**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 06:** తెలంగాణ ఉద్యమ సాధనతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ తో కలిసి పోరాడిన కేసీఆర్ అనంతరం ఆయన ఆశయాల సాధన కోసం నిరంతర కృషి చేశారని షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్నేత కేశంపేట మాజీ ఎమ్మెల్యే వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక న్యూ సిటీ కాలనీలోని పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చోట్ల కేసీఆర్, జయశంకర్ కలిసి ముందుకు నడిచారని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గానికి కూడా ఉద్యమంలో భాగంగా ఈ ఇద్దరు పలుమార్లు వచ్చారని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ సాధన ద్వారా ఏ అభివృద్ధిని కోరుకున్నారో అలాంటి అభివృద్ధిని ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు కేసీఆర్ బ్రహ్మాండంగా అందించారని అన్నారు. 2028 తర్వాత తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఆయన ఆశయాలను సంపూర్ణం చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్, సాగునీటి సమస్యలను తీర్చడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. కేసీఆర్ తో పాటు ఉద్యమానికి వన్నెతెచ్చిన ఆచార్య జయశంకర్ సార్ ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయన ఆశీస్సులు ఎప్పటికీ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుడు వివేకావంతుడు

**- కట్టర్ హిందుత్వ వాది గొప్ప జాతీయ వాది షాద్ నగర్ నియోజకవర్గం లో బీజేపీ పార్టీ కి వెన్నుముక**
**- నాలాంటి కార్యకర్తలు స్ఫూర్తి ప్రధాతా యువతకు స్ఫూర్తి కార్యకర్తలకు భరోసా**
**- గెలిచినా ఓడినా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం**
**- అత్యంత ఆత్మీయ నాయకులు" నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు**
**- ఎంకనోళ్ళ వెంకటేష్ " బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు**




**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 06:**షాద్ నగర్ నియోజకవర్గం లో బీజేపీ పార్టీకి ఒక వెలుగు తెచ్చిన నాయకుడు ప్రభుత్వ ఉద్యోగం సైతం పార్టీ ఆదేశాల మేరకు తృణపాయంగా వదిలేసి రాజకీయాలోకి వచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ళు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో పార్టీకి మరింత సేవలు అందిస్తూ షాద్ నగర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ రాజకీయం మరింతగా ఎదగాలి అని పార్టీ లో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటునట్లు ఎంకనోళ్ళ వెంకటేష్ పేర్కొన్నారు.ఎంకనోళ్ళ వెంకటేష్ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కార్యకర్త గా విద్యార్థి దశ నుండి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన శ్రీవర్ధన్ రెడ్డి పార్టీ ఆదేశాల మేరకు ఏ పని అప్పచెప్పినా నిస్వార్ధనగా పూర్తి చేసే నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిఆ ఆలోచనలే అయనకున్న క్రమశిక్షణ నే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడే అయన ప్రభుత్వ ఉద్యోగం వదులుకోవాల్సి వచ్చింది రెండు సార్లు ఎమ్మెల్సీ గా రెండు సార్లు ఎమ్మెల్లె గా పోటీ చేసిన అనుభవం గెలిచినా ఓడిన ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం అయన నైజంపల్లె పిలుపు తో అయన నియోజకవర్గం లో తిరగని గ్రామం లేదు ప్రతి గ్రామంలో బీజేపీ జెండాలా ఆవిష్కరణ చేసి బీజేపీ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్లడం సామాన్య కార్యకర్తలను సైతం పార్టీలో గుర్తింపు తెలుకోచ్చేలా వారిని ప్రోత్సహించిన వారికి అండగా తోడుగా ఎప్పుడు ప్రజల మద్యల వుంటూ ప్రతిపక్షాల పై ప్రజా గొంతుక గా నిలబడ్డ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అని తెలిపారు.



# ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ కి శ్రీ అభయ టౌన్‌షిప్ లో మిషన్ భగీరథ, డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు చేపట్టాలని కాలనీ వాసుల వినతి పత్రం

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం/ఏదులాపురం :** ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డులోని శ్రీ అభయ టౌన్‌షిప్ లో మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలని, కాలనీ వాసులు ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ,శ్రీ అభయ టౌన్‌షిప్‌లో ఇప్పటివరకు మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున టౌన్‌షిప్‌కు మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను మంజూరు చేసి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సీ.సీ రోడ్లు లేక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అందువల్ల డ్రైనేజీ



నిర్మాణంతో పాటు సీ.సీ రోడ్ల పనులను కూడా అత్యవసరంగా చేపట్టి పూర్తి చేయాలని కోరారు.

శ్రీ అభయ టౌన్‌షిప్ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, మా సమస్యలను పరిష్కరించాలని తమ వినతిని సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని టౌన్షిప్ వాసులు కోరారు. వినతి పత్రం పై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా టౌన్షిప్‌కు మంజూరైన రెండు రోడ్ల నిర్మాణ పనులు సెప్టెంబర్ నెలలో ప్రారంభమవుతాయని కమిషనర్ తెలిపారు.

అదేవిధంగా, టౌన్షిప్‌లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మిషన్ భగీరథ పైప్‌లైన్‌తో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు కూడా దశలవారీగా చేపడతామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇతర టౌన్షిప్‌లకు ఏ విధంగా అభివృద్ధి పనులు మంజూరవుతాయో, అదే విధంగా మీ శ్రీ అభయ టౌన్షిప్‌ను కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం చేస్తామని కమిషనర్ స్పష్టం చేసినట్లు టౌన్షిప్ వాసులు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

# కిచెన్ స్పాంజ్ ఎంత ప్రమాదకరమో తెలుసా, క్రిములు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు!



వంటింటి స్పాంజ్ చూడటానికి చాలా చిన్న వస్తువే అయినప్పటికీ దాని పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తే బ్యాక్టీరియా పెరిగి ఆహార కలుషితానికి దారితీయవచ్చు. కొన్ని పరిశోధనలు కూడా వాడిన స్పాంజ్‌లలో టాయిలెట్ సీట్ కంటే ఎక్కువ బ్యాక్టీరియా ఉండొచ్చని సూచించాయి. అందుకే కిచెన్ స్పాంజ్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, తరచు మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో వంటగదిలో వినియోగించే స్పాంజ్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం..వంటగది శుభ్రంగా ఉంటే ఇల్లంతా క్లీన్‌గా ఉందనే ఫీల్ ఉంటుంది. వంటగదిని శుభ్రంగా, అద్దంలా ఉంచేందుకు మనం ప్రతిరోజూ పాత్రలు కడుగుతాం, సింక్‌ను శుభ్రం చేస్తాం, కిచెన్ కౌంటర్‌ను తుడుస్తాం. అయితే ఈ పనులన్నింటిలో ఎక్కువగా ఉపయోగించే కిచెన్ స్పాంజ్ గురించి చాలా మంది పెద్దగా పట్టించుకోరు. ఒకే స్పాంజ్‌ను వారాల తరబడి లేదా నెలల తరబడి వాడుతూ ఉంటారు. కానీ ఆహార భద్రత నిపుణుల ప్రకారం, తడి వాతావరణం, ఆహార అవశేషాలు, తరచూ ఉపయోగించడం వల్ల కిచెన్ స్పాంజ్‌లో భారీ సంఖ్యలో బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది.

కొన్ని పరిశోధనలు కూడా వాడిన స్పాంజ్‌లలో టాయిలెట్ సీట్ కంటే ఎక్కువ బ్యాక్టీరియా ఉండొచ్చని సూచించాయి. స్పాంజ్‌లోని తడి, ఆహర పదార్థాలు ఈ కోలి, సామలోనియా, స్టాఫిలోకోకస్ వంటి బ్యాక్టీరియాలు వృద్ధి చెందుతాయి. ఈ బ్యాక్టీరియా మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. అందుకే స్పాంజ్‌ను శుభ్రంగా ఉంచడం, అవసరమైనప్పుడు మార్చడం చాలా

రూ.25000కి పెంచితే.. 10,20,30 ఏళ్లు పని చేసిన ఉద్యోగికి పెన్షన్ ఎంతొస్తుంది? పూర్తి లెక్కలు ఇవే

స్పాంజ్‌లో బ్యాక్టీరియా ఎందుకు ఎక్కువగా పెరుగుతుంది?కిచెన్ స్పాంజ్ ఎప్పుడూ తడిగా ఉండటమే కాకుండా, పాత్రలపై ఉండే ఆహార కణాలను కూడా పీల్చుకుంటుంది. ఈ తేమ, ఆహార అవశేషాలు బ్యాక్టీరియా పెరగడానికి అనువైన వాతావరణం కల్పిస్తాయి. ముఖ్యంగా పచ్చి మాంసం, గుడ్లు, కూరగాయలను శుభ్రం చేసిన తర్వాత అదే స్పాంజ్‌ను ఇతర పాత్రలకు ఉపయోగిస్తే క్రాస్ కంటామినేషన్ ప్రమాదం కూడా పెరుగుతుంది. ది ఇండిపెండెంట్ నివేదిక ప్రకారం వంటగది స్పాంజ్‌లలో ఆహార అవశేషాలు సులభంగా చిక్కుకుపోతాయని, ఇది బ్యాక్టీరియా పెరగడానికి, వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుందని పరిశోధనలో తేలింది.స్పాంజ్‌ను ఎంత తరచుగా మార్చాలి? నిపుణుల సూచనల ప్రకారం రోజూ ఉపయోగించే కిచెన్ స్పాంజ్‌ను వారం నుంచి రెండు వారాలకు ఒకసారి మార్చడం మంచిది. మీరు ప్రతిరోజూ ఎక్కువగా వంట చేస్తే లేదా పచ్చి మాంసాన్ని తరచూ ఉపయోగిస్తే వారానికి ఒకసారి మార్చడం సురక్షితం. స్పాంజ్ నుంచి దుర్వాసన రావడం, జిగురుగా మారడం, చినిగిపోవడం ప్రారంభమైతే వెంటనే కొత్తస్పాంజ్ వాడటం మంచిది.స్పాంజ్‌ను శుభ్రంగా ఎలా ఉంచాలి?కిచెన్ స్పాంజ్‌ను ఉపయోగించిన తర్వాత స్పాంజ్‌ను శుభ్రమైన నీటితో బాగా శుభ్రం చేయాలి. అందులోని నీటిని పూర్తిగా పిండేయాలి. తర్వాత గాలి బాగా తగిలే ప్రదేశంలో ఆరనివ్వాలి. ఎప్పుడూ నీటితో నిండిన సింక్‌లో, తడి ప్రదేశంలో వదిలేయకూడదు. హోల్డర్‌లో లేదా గాలి బాగా వచ్చే చోట ఉంచండి. పూర్తిగా ఆరితే బ్యాక్టీరియా పెరుగుదల కొంతవరకు తగ్గుతుంది.ఇలా శుభ్రం చేయండివారానికి ఒకటి లేదా రెండు సార్లు 5-10 నిమిషాలు వేడి నీటిలో కొద్దిగా డిష్‌వాష్ లిక్విడ్ వేసి స్పాంజ్‌ను నానబెట్టండి. తర్వాత బాగా కడిగి ఆరబెట్టండి. స్పాంజ్‌ను తెల్ల వెనిగర్‌లో సుమారు 5 నిమిషాలు నానబెట్టండి. తర్వాత నీటితో కడిగి పూర్తిగా ఆరనివ్వండి. దుర్వాసన తగ్గించడంలో ఇది సహాయపడుతుంది.ఒకే స్పాంజ్‌ను అన్నింటికీ ఉపయోగించవద్దుపాత్రలు కడిగే స్పాంజ్‌తోనే గ్యాస్ స్టౌ, సింక్, కిచెన్ ప్లాట్‌ఫామ్ లేదా నేలను శుభ్రం చేయడం మంచిది కాదు. వీలైతే వేర్వేరు పనులకు వేర్వేరు స్పాంజ్‌లు, క్లీనింగ్ క్లాత్‌లు ఉపయోగించాలి. దీనివల్ల ఒక ప్రాంతంలోని బ్యాక్టీరియా మరొక ప్రాంతానికి వ్యాపించే ప్రమాదం తగ్గుతుంది.

ఈ చిన్న అలవాట్లు మీ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుతాయివంటగదిలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, స్పాంజ్‌ను క్రమం తప్పకుండా మార్చడం వంటి చిన్న అలవాట్లు మన ఆరోగ్యాన్ని రక్షించడానికి ఎంతో ఉపయోగపడతాయి. స్పాంజ్ బయటకు శుభ్రంగా కనిపించినా, దానిలో సూక్ష్మజీవులు ఉండే అవకాశం ఉంటుంది. అందుకే అది పాతబడే వరకు చూడకుండా సమయానికి మార్చడం ఉత్తమం.

ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

# గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ

**- ఉత్సాహంగా పాల్గొన్న ప్రైమరీ విద్యార్థులు**

**ఆదాబ్ సైబరాబాద్, కూకట్ పల్లి :** గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ (ప్రైమరీ)లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ సీఈఓ సయ్యదా, అకాడెమిక్ డైరెక్టర్ మెహవీష్, ప్రిన్సిపాల్ ఐంద్రిల్లా నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ స్పోర్ట్స్ ఫిజియోథెరపిస్ట్ డా. స్నేహా తివారి, ప్రముఖ న్యాయవాది సంతోష్ కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డా. స్నేహా తివారి స్పోర్ట్స్ ఫిజియోథెరపీలో మాస్టర్స్ పూర్తి చేసి, ఏడు సంవత్సరాలకు పైగా క్రీడా పునరావాస రంగంలో విశేష అనుభవాన్ని సంపాదించారు. 2,500 మందికి పైగా క్రీడాకారులకు చికిత్స అందించడంతో పాటు ఇండియన్ రైల్వేస్ పురుషుల రంజీ జట్టు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఇండియన్ రైల్వేస్ మహిళల బిసిసిఐ జట్టుకు సేవలందించారు. టెడ్‌ఎక్స్ స్పీకర్‌గా గుర్తింపు పొందిన ఆమె ఫిఫా డిప్లొమా ఇన్ ఫుట్‌బాల్ మెడిసిన్, ఐఒసి డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ ఫిజియోథెరపీ వంటి




అంతర్జాతీయ అర్హతలను సొంతం చేసుకున్నారు. ఆమెకు మోస్ట్ ఇన్‌స్పైరింగ్ ఉమెన్ స్పోర్ట్స్ ఫిజియోథెరపిస్ట్ అవార్డు, భారత్ సేవా సమ్రాట్ అవార్డు, టాప్-10 ఇన్‌స్పైరింగ్ ఇండియన్ పర్సనాలిటీస్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

మరో ముఖ్య అతిథి సంతోష్ కుమారి హిందూ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసి, గవర్నమెంట్ కాలేజ్, బేగంపేట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. పదాల రామిరెడ్డి లా కాలేజీలో ఎల్‌ఎల్‌బీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా నుంచి ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. గత 15 ఏళ్లుగా న్యాయవాదిగా కొనసాగుతూ క్రిమినల్, సివిల్, ఫ్యామిలీ లా రంగాల్లో విశేష సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్లు, వైస్ హౌస్ కెప్టెన్లు, విద్యార్థి మండలి సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పాఠశాల గౌరవాన్ని మరింత పెంచాలని ముఖ్య అతిథులు విద్యార్థులకు సూచించారు.

ప్రిన్సిపాల్ ఐంద్రిల్లా మాట్లాడుతూ, నాయకత్వం అనేది కేవలం హోదా కాదని, సేవాభావం, బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణతో కూడిన విలువైన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదర్శ నాయకులుగా ఎదిగి పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.సీఈఓ సయ్యదా, అకాడెమిక్ డైరెక్టర్ మెహవీష్ నూతన విద్యార్థి నాయకులకు అభినందనలు తెలియజేస్తూ, వారి నాయ కత్వంలో పాఠశాల మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన విద్యార్థి నాయకులను అభినందించారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం.. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**- మండల స్థాయి సమీక్ష సమావేశంలో అధికారులకు, సర్పంచులకు కీలక ఆదేశాలు**

**- వికారాబాద్‌కు సాగు, తాగునీరు.. రోడ్లు, విద్య, ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసే బాధ్యత సర్పంచులదేనని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పలు అభివృద్ధి అంశాలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని, శాఖల వారీగా సమస్యలు, అవసరమైన అభివృద్ధి పనుల వివరాలను సమర్పిస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకూ వెంటనే స్పందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు భారీగా నిధులు కేటాయిస్తోందని




పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రతి మండలంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పబ్లిక్ స్కూల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, గ్రామాల నుంచి బస్సు సౌకర్యం కల్పించి గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. గ్రామాల నుంచి మండలాల వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా రూ.1 కోటి కేటాయించామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఇళ్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.90 కోట్ల నిధులు తీసుకొచ్చామని, ఫోర్‌లేన్ రోడ్డు పనులకు కూడా గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయించడం తన బాధ్యత అని స్పష్టం చేశారు.


వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించేందుకు గతంలో ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా ప్రయత్నాలు చేశానని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నీరు సమీప ప్రాంతాల వరకు వస్తోందని, వికారాబాద్‌కూ నీరు అందించేలా ముఖ్యమంత్రి అంగీకరించారని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడం తన బాధ్యత అని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సర్పంచులు, వార్డు సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్, పాత భవనాలు, ఆరోగ్య సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణలో కీలక ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సచిన్, జడ్పీ సీఈవో సుధీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, ఎంపీడీవో వినయ్ కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధర మాత్రమే కాదు విజన్ ం ఫ్యాషన్ కూడా ఉండాలి.. కొత్త కళ్లజోడు కొనే ముందు చూడాల్సిన చెక్‌లిస్ట్



విద్యార్థులు, పిల్లలు, పెద్దల నుంచి కంప్యూటర్ ముందు ఎక్కువసేపు పనిచేసే ఉద్యోగుల వరకు లక్షలాది మంది ప్రతిరోజూ కళ్లజోడు ఉపయోగిస్తున్నారు. అయితే చాలా మంది ఫ్రేమ్ అందంగా ఉందా? ధర ఎంత? అనే విషయాలనే ఎక్కువగా చూస్తారు. కానీ సరైన పవర్, లెన్స్ నాణ్యత, ఫ్రేమ్ సౌకర్యం వంటి అంశాలను పట్టించుకోకపోతే కళ్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అందుకే కొత్త కళ్లజోడు కొనే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో

ప్రస్తుతం చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు కళ్లజోడు వాడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎక్కువసేపు మొబైల్, కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లను ఉపయోగించడం, చదువు, ఉద్యోగం, ఒత్తిడి వంటి కారణాలతో కంటి చూపు సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో కొత్త కళ్లజోడు కొనుగోలు చేసే వారి సంఖ్య కూడా ఎక్కువవుతోంది. అయితే చాలామంది ఫ్రేమ్ అందంగా ఉందా? ధర తక్కువగా ఉందా? ఆ ఫ్రేమ్ వాడితే మనం అందంగా కనిపిస్తున్నామా అనే విషయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ×జీూఎజనూ అధ్యయనం పేర్కొంది.కానీ సరైన పవర్, లెన్స్ నాణ్యత, ఫ్రేమ్ సౌకర్యం వంటి అంశాలను పట్టించుకోకపోతే కళ్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. కళ్లజోడు ఎంపికలో చిన్న పొరపాటు చేసినా తలనొప్పి, కళ్లపై ఒత్తిడి, చూపు మసకబారడం, అసౌకర్యం వంటి సమస్యలకు కారణమవుతుంది. అందుకే కొత్త కళ్లజోడు కొనేప్పుడు కొన్ని ముఖ్యమైన విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి కళ్లజోడు కొనేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..ముందుగా కంటి పరీక్ష చేయించుకోండి

చాలామంది కొత్తజోడు తీసుకునేప్పుడు పాత ప్రిస్క్రిప్షన్ ఆధారంగా కొత్తది తీసుకుంటారు. అయితే ఇలా చేయకూడదని నిపుణులు అంటున్నారు. కంటి చూపు కాలక్రమంలో మారవచ్చు. అందుకే ముందుగా కంటి వైద్యుడు లేదా ఆప్టోమెట్రిస్ట్‌తో పరీక్ష చేయించుకుని ప్రస్తుత పవర్ తెలుసుకోవాలి. పవర్ తప్పుడుగా ఉన్న కళ్లజోడు వాడితే తలనొప్పి, కళ్ల నొప్పి, చూపు మసకబారడం వంటి సమస్యలు రావచ్చు.మీ అవసరానికి సరిపోయే లెన్స్ సరిపోదు.

# టైగర్ నట్స్ గురించి మీకు తెలుసా.. ఇవి అందించే లాభాలు బోలెడు..

ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అలాంటి సూపర్‌ఫుడ్స్‌లో టైగర్ నట్స్ కూడా ఒకటి. పేరు వింటే ఇవి గింజలని అనిపించినా, వాస్తవానికి ఇవి సైపెరస్ ఎస్క్యులెంటస్ అనే మొక్కకు చెందిన దుంపలు. స్పెయిన్‌లో విస్తృతంగా సాగు చేసే ఈ దుంపలను ఔషధ గుణాల కోసం కూడా ఉపయోగిస్తారు. వీటిని కాల్చి లేదా తేనెతో కలిపి తింటారు. అలాగే చర్మ సంరక్షణ ఉత్పత్తుల్లో కూడా టైగర్ నట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతిని అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఈ ఆక్సిడేటివ్ నష్టాన్ని తగ్గించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.చర్మ సంరక్షణకు..చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా టైగర్ నట్స్ ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఒలేయిక్ యాసిడ్ చర్మానికి తగిన పోషణను అందించి, బాహ్య కాలుష్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలను అందిస్తాయి. విటమిన్ ఇ సమృద్ధిగా ఉండటం వల్ల చర్మం త్వరగా ముడతలు పడకుండా కాపాడటంలో దోహదపడతాయి. ఎగ్జిమా వంటి కొన్ని చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. టైగర్ నట్స్‌లో పీచు పదార్థం కూడా సమృద్ధిగా ఉంటుంది. సుమారు 30 గ్రాముల టైగర్ నట్స్‌లో దాదాపు 10 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు, కొవ్వు, విషపదార్థాలను బయటకు పంపించడంలో



సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంతో బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణకు కూడా ఫైబర్ మేలు చేస్తుంది.ఆవు పాలకు ప్రత్యామ్నాయంగా..టైగర్ నట్స్‌తో తయారు చేసే పాలు ఆవు పాలకు మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. శాకాహార జీవనశైలిని అనుసరించే వారు, అలాగే లాక్టోస్ అసహనంతో బాధపడేవారు వీటిని తీసుకోవచ్చు. వీటిలో ఉండే విటమిన్ ఇ, విటమిన్ సి రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడేవారికి కూడా టైగర్ నట్స్ మంచి స్నాక్‌గా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో దోహదపడుతుంది.

పోషకాలు ఇవే..టైగర్ నట్స్‌లోని ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ మధ్య సమతుల్యతను కాపాడటానికి ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కూడా టైగర్ నట్స్ మేలు చేస్తాయి.

# ఆగస్టు 15 నుంచి తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్ :రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్డులు ఎప్పుడు ఇస్తారు? : ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నా రు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం



నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ వివరించారు. 1.05 కోట్ల కార్డుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆ పాఠశాలకు నూతన సొబగులు



ఖమ్మం జిల్లా, ఆగస్టు 6 : ఖమ్మం జిల్లాలోని గోపాలపురం పాఠశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఆ పాఠశాల గదుల నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఖమ్మం కలెక్టర్ దివాకర్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని ఇందిరతో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడారు. శిథిల భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయినిని అధికారులు అభినందించారు. సీఎం ఆదేశాలతో వెంటనే నిధుల విడుదల చేశారు. ఈ నిధులతో గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పథంలో కొనసాగనుంది.

# బోనాల వేడుకల్లో మహిళలకు వేధింపులు.. 678 మందిని గుర్తించిన షీటీమ్స్




హైదరాబాద్, ఆగస్టు 6: బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయాల వద్ద మహిళలను కొందరు వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. మహిళల ఫిర్యాదు ఆధారంగా షీటీమ్స్ రంగంలోకి దిగారు. మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వేధింపులకు గురిచేసిన 678 మంది ఈవ్‌టీజర్లను గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆకతాయిలను కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం పలువురికి శిక్షలు విధించింది. 25 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలను కోర్టు విధించింది. అలాగే 11 మందికి 3 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 1,050 జరిమానా విధించింది. మరో 26 మందికి రూ. 1,050 చొప్పున జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ఒక్కరోజే ఐదు మిల్లుల్లో రూ.106 కోట్ల అవకతవకలు గుర్తింపు

హైదరాబాద్ :రాష్ట్రంలో రైస్ మిల్లర్ల అక్రమాలు రూ. 600 కోట్లు దాటాయి. ఒక్కరోజే ఐదు మిల్లుల్లో రూ. 106 కోట్ల అవకతవకలు విజిలెన్స్ సోదాల్లో బయటపడ్డాయి. సీఎంఆర్ కింద ప్రభుత్వం ఇచ్చిన ధాన్యానికి తిరిగి బియ్యం ఇవ్వాల్సిన మిల్లర్లలో కొందరు సరకును అమ్మేసి స్థిరాస్తి, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడు తున్నట్లు తేలింది. సోదాలతో హడలి పోతున్న మిల్లర్లు ఆపాలంటూ స్థానిక నేతల ద్వారా ఉన్న తాధికారులకు ఫోన్లు చేయిస్తున్నట్లు తెలుస్తో ంది. విజిలెన్స్ సోదాలతో వెలుగులోకి వస్తున్న అక్రమాలు : రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లుల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్న కొద్దీ అక్రమాలు బయటప డుతున్నాయి. జులై 20న మొదలైన తనిఖీలు, మధ్యలో రెండు రోజులు మినహా దాదాపు పక్షం రోజులుగా ఏకధాటిగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు బయటపడిన ధాన్యం అక్రమాల విలువ రూ. 600 కోట్లు దాటినట్లు సమాచారం.



ఇందులో ఒక్క మంగళవారం రోజే ఐదు రైస్ మిల్లుల్లో ఏకంగా రూ. 106 కోట్ల అక్రమాల్ని గుర్తించారు. విజిలెన్స్ అధికారులు రోజుకు ఐదారు జిల్లాల్లోని మిల్లులపై దృష్టి సారిస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద ప్రభుత్వం ఇచ్చిన ధాన్యానికి తిరిగి బియ్యం ఇవ్వాల్సిన మిల్లర్లలో కొందరు సరకును అమ్మేసి స్థిరాస్తి, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ అక్రమ దందా చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. విజిలెన్స్ తనిఖీలతో రైస్ మిల్లర్లు బెంబేలెత్తుతున్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా విజిలెన్స్ ఉన్నతాధికారులకు, ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు ఫోన్లు చేయిస్తూ సోదాలు ఆపాలంటూ ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. రూ. కోట్ల విలువైన ధాన్యం దారి మళ్లింపు : జగిత్యాల జిల్లా మొగిలిపేటలో ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రూ. 45 కోట్ల విలువైన 18,613 టన్నుల ధాన్యం కనిపించలేదని విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. సూర్యాపేటలోని శ్రీనివాస సాయి రైస్ ఇండస్ట్రీస్‌లో రూ. 50 కోట్ల విలువైన సుమారు 22 వేల టన్నుల ధాన్యం దారి మళ్లించినట్లు తెలిసింది. ములుగులోని అమ్మ ట్రేడర్స్‌లో రూ. 3.5 కోట్ల విలువైన 1561 టన్నుల ధాన్యం, నల్గొండ జిల్లా చిట్యాలలోని వైష్ణవి ఇండస్ట్రీస్‌లో రూ. 4.5 కోట్ల విలువైన సుమారు 1,500 టన్నుల ధాన్యం, మెదక్ జిల్లా రుద్రారంలోని శ్రీరామరాజు అగ్రో ఇండస్ట్రీస్‌లో రూ. 3 కోట్ల విలువైన 1,200 టన్నుల ధాన్యం మళ్లినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.


# పొలాలకు పచ్చందాలు - తెలంగాణలో పుంజుకున్న వరి సాగు

హైదరాబాద్, ఆగస్టు 6: తెలంగాణలో వర్షాకాలంలో ప్రధాన పంట అయిన వరి సాగు క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుత వానకాల సీజన్‌లో ఈ పంట సాగు విస్తీర్ణం భారీగా పెరుగుతోంది. వ్యవసాయ శాఖ ప్రారంభంలో కరవు పరిస్థితుల అంచనాలతో సాగు తగ్గుతుందని భావించినప్పటికీ, ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తున్నారు. బుధవారం నాటికి వరి సాగు 44.47 శాతానికి చేరుకుంది. గత ఏడాది ఇదే సమయానికి సాగు విస్తీర్ణం 29,22,348 ఎకరాలు ఉండగా, ప్రస్తుతం అది 29,32,884 ఎకరాలకు పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంటల మొత్తం సాగు విస్తీర్ణం 70.15 శాతానికి చేరింది. జూన్, జులై నెలల్లో వర్షపాతం లోపం ఉన్నప్పటికీ, ఈ నెలలో వర్షపాతం సగటు కంటే కొంచెం ఎక్కువగా నమోదైంది. అయితే తొమ్మిది జిల్లాలు, 230 మండలాల్లో ఇంకా వర్షపాతం లోపం కొనసాగుతోంది. ఈ పరిస్థితిపై వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక



సమర్పించింది. పంటల పరిస్థితి ఇలా : మొత్తం సీజనల్ లక్ష్యం 1,32,38,446 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 92,86,726 ఎకరాల్లో పంటలు వేశారు. సాధారణ విస్తీర్ణం 65,95,645 ఎకరాలు కాగా, వరి 29,32,884 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే పప్పు ధాన్యాలు 5,64,288 ఎకరాల్లో, నూనె గింజలు 3,74,363 ఎకరాల్లో, చిరు ధాన్యాలు 5,27,080 ఎకరాల్లో సాగు పూర్తయ్యింది. ఇటీవలి వర్షాలు రాష్ట్రంలోని రైతులకు 'ఎల్?నినో' ప్రభావం నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పేర్కొంది. పంటల పరిస్థితిపై విశ్వవిద్యాలయం బుధవారం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి : జూన్‌లో సాధారణ వర్షపాతం 130.30 మి.మీ కాగా, 115 మి.మీ నమోదైంది. జులైలో సాధారణ వర్షపాతం 227.40 మి.మీ కాగా, 222.90 మి.మీ నమోదైంది. ఈ నెలలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 38.4 మి.మీ కాగా, 39.1 మి.మీ వర్షపాతం నమోదైంది. జనగామ, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డిలలో అధిక వర్షపాతం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ప్రాజెక్టులు నిండటంతో రైతుల్లో ఆశలు : రుతుపవనాలు పుంజుకుని వర్షాలు పడటంతో మొన్నటివరకు వెలవెలబోయిన ప్రాజెక్టులు ప్రస్తుతం జలకళను సంతరించుకున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో సాగుపై దిగులు చెందిన రైతన్నలు, ప్రస్తుతం పొలం పనులు వేగవంతం చేస్తున్నారు. కృష్ణా, గోదావరి నదులపై ఉన్న జలాశయాల్లో నీటి నిల్వలు 40 శాతాన్ని దాటాయి. 87 జలాశయాల్లో పూర్తి సామర్థ్యమైన 1059 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 40.89 శాతం మేర 433.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి బేసిన్ 142 టీఎంసీలు, కృష్ణా బేసిన్ జలాశయాల్లో 290 టీఎంసీలకు పైగా నీరు ఉంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వంతో చర్చిస్తున్నాం



హైదరాబాద్, ఆగస్టు 06: పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు. ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సర్ అని విద్యార్థులే ప్రకటించుకున్నారని ఎమ్మెల్సీ కోదండరాం వివరించారు.

# నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల అంశం.. మరో 176 కాలేజీలపై విచారణ



హైదరాబాద్, ఆగస్టు 6: ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర్ ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ. 6 లక్షల నుంచి రూ. 10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి – నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్

ఒడిశా:తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే దిశగా సింగరేణి చరిత్రలో అత్యంత అద్భుతమైన, చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ ప్రజా ప్రభుత్వం రాకతో, పాలకుల చిత్తశుద్ధితో కార్యరూపం దాల్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు డిప్యూటీ సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు : తెలంగాణ రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడమే లక్ష్యంగా, ఒడిశా నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు ఇవాళ విజయవంతంగా చేరుకుంది. 1,131 కిలోమీటర్ల ప్రయాణంతో సింగరేణికి తొలి రేకు చేరుకుంది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గని నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు ఒక చారిత్రక అవసరం. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో కీలకమైన ఈ థర్మల్ కేంద్రానికి నాణ్యమైన బొగ్గును అందించేందుకు తొలి రైలు రేకు ఏకంగా 1,131 కిలోమీటర్లు ప్రయాణించి 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 (+-10) గ్రేడ్ బొగ్గు తెలంగాణ గడ్డపైకి చేరు కుంది. మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకం : నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావడం



వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకంగా మారాయని సింగరేణి యాజమాన్యం పేర్కొంది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ఈ విజయాన్ని సొంతం చేసుకుందని సింగరేణి ప్రకటించింది. అనుమతుల సాధన కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా రెండు సార్లు ఒడిశా పర్యటనకు వెళ్లారు. 2024 జులైలో తొలిసారిగా ఒడిశా వెళ్లిన ఆయన అక్కడి ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. అడ్డంకులన్నీ తొలగిపోవడంతో 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రారంభించారు. ఏడాదికి కోటి టన్నులు : భట్టి విక్రమార్క చొరవతో ఇవాళ నైనీ నుంచి తొలి బొగ్గు రేకు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరుకుని రాష్ట్ర ఇంధన రంగానికి కొత్త కళను తీసుకొచ్చింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయిం చింది. ఈ గని రాష్ట్ర విద్యుత్ రంగానికి రాబోయే దశాబ్దాల పాటు వెన్నెముకగా నిలవనుంది. ఈ గని 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యం కలిగి ఉంది. ఏడాదికి కోటి టన్నులు (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో ఈ గని 36 సంవత్సరాలు జీవితకాలం ఉంటుంది.' సింగరేణి తన ఉత్పత్తిని పెంచుకోవడమే కాకుం డా అనేక రకాల కొత్త బ్లాకులను తెచ్చుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద మైనింగ్స్?గా ఎదగాలని ప్రభుత్వం ఆశిస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు ఇవాళ విజయవంతంగా చేరుకుంది. సింగరేణి కార్మికులకు, యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను"

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# గుంటూరులో వైసీపీ నేత అంబటి రాంబాబుపై కేసు నమోదు



**గుంటూరు, ఆగస్టు 6:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు అయ్యింది. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై అంబటి అసత్య ప్రచారం చేశారంటూ జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు చేశారు. రాజకీయ విద్వేషాలు, ప్రజాశాంతికి భంగం కలిగించేలా వీడియో పోస్ట్ చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ నేత ఫిర్యాదుతో అరండల్ పేట పోలీస్‌స్టేషన్‌లో అంబటిపై కేసు నమోదు అయ్యింది. సెక్షన్ 356, 353, 352, 61(2), 3(5) దీచీూ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఫిక్షన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ రెండు కేసులకు సంబంధించి అంబటి రాంబాబును అరెస్ట్ చేస్తారా లేదా దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ - రూ.731 కోట్లతో ఏఐ, క్వాంటమ్ యూనివర్సిటీ

**అమరావతి :** రాజధాని అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ రాబోతోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్) తన అడుగులు వేస్తోంది. అమరావతిలో రూ.731.7 కోట్లతో దేశంలోనే తొలి, అత్యాధునిక క్వాంటమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. రాజధానిని దేశానికే 'క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్'గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో ఇది అతిపెద్ద ముందడుగు కానుంది. నిడమర్రులో 10 ఎకరాల కేటాయింపు : అమరావతి పరిధిలోని నిడమర్రు వద్ద నీలిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించింది. వాస్తవానికి ఆ సంస్థ మొదట 19 ఎకరాలు కావాలని కోరింది. అయితే మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి 10 ఎకరాలకు ఆమోదం తెలిపింది. ఈ భూమిని 30 ఏళ్ల పాటు లీజుకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి ఈ లీజును మరో 30 ఏళ్లు పొడిగించే వెసులుబాటును కూడా



కల్పించింది. నీలిట్ ప్రత్యేకత ఏంటి : నీలిట్ అనేది పూర్తి స్వయంప్రతిపత్తి గల ప్రతిష్ఠాత్మక కేంద్ర శాస్త్ర సంస్థ. ఇది కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, పరీక్షల నిర్వహణ, సర్టిఫికేషన్ వంటి కార్యక్రమాలను ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. నైపుణ్య శిక్షణలో దీనికి దేశవ్యాప్తంగా మంచి పేరుంది. ఇటీవల నీలిట్‌కు కేంద్ర విద్యాశాఖ 'డీమ్డ్ టు బి యూనివర్సిటీ' హోదా కూడా కల్పించింది. సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందం : అమరావతిలో నిర్మించే నీలిట్ క్యాంపస్ కోసం రూ.731.7 కోట్లను ఖర్చు చేయనున్నారు. సుమారు 5.1 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ భవనాలతో ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తారు. ఫిబ్రవరి 20, 2026 న ఢిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. ఆ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ ప్రభుత్వం, నీలిట్ సంస్థల మధ్య కీలకమైన ఎంఓయూ కుదిరింది. అందించే కోర్సులు ఇవే : నీలిట్ అమరావతి క్యాంపస్‌ను ఒక 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'గా అభివృద్ధి చేయనున్నారు. క్వాంటమ్, ఏఐ, సెమీ కండక్టర్ టెక్నాలజీల్లో ఇక్కడ అత్యుత్తమ శిక్షణ అందిస్తారు. ఈ క్యాంపస్‌లో పలు అత్యాధునిక కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్ అండ్ సెక్యూరిటీ, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ, డిప్లొమా కోర్సులు ఆఫర్ చేస్తారు. సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, చిప్ డిజైన్, వీఎల్ఎస్ఐ, ఏటీఎంపీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్‌లో ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారు. విద్యార్థుల కోసం అత్యాధునిక పరిశోధనశాలలను నెలకొల్పుతారు. డీప్‌టెక్ రంగంలో స్టార్టప్‌లకు, ఇతర సంస్థలకు ఈ క్యాంపస్ అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తుంది. సెప్టెంబరు నుంచే తాత్కాలిక తరగతులు : నీలిట్ యూనివర్సిటీ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధాన క్యాంపస్ నిర్మాణం పూర్తయ్యే వరకు తరగతులు ఆగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఈ సెప్టెంబరు నెల నుంచే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నీలిట్ తాత్కాలికంగా తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పిఠాపురం నియోజకవర్గంలో 307 కి.మీ మేర రోడ్లు - రూ.200 కోట్లు కేటాయింపు

**పిఠాపురం:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గంలో భారీ గ్రామీణ రహదారుల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. వివిధ ప్రభుత్వ నిధులను ఉపయోగించి 307 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం రూ. 200 కోట్లకు పైగా కేటాయించారు. ఇప్పటివరకు 152 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 611 రహదారుల పనులు పూర్తయ్యాయి, మరికొన్ని డజన్ల కొద్దీ పనులు పురోగతిలో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. అవసరాలకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం: మరో 70కి పైగా రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. నిర్ణీత లక్ష్యాల్లో 80 శాతం కొత్త రోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెలు, పట్టణాల్లో రోడ్లన్నీ కళకళలాడుతున్నాయి. ప్రజలు అడిగిన ప్రతి రోడ్డునీ పవన్ కల్యాణ్ మంజూరు చేశారు. స్థానిక ప్రజలు, రైతులు, మత్స్యకారుల అవసరాలకు అనుగుణంగా రోడ్లు నిర్మించారు. ఉప్పాడ తీర ప్రాంతంలో జెట్టీకి వెళ్లే రహదారి బురదమయంగా ఉంటూ



మత్స్యకారులు వేటాడిన సరుకు రవాణా చేసేందుకు పడుతున్న ఇబ్బందులు చూసి, అక్కడ గ్రావెల్ రోడ్డు నిర్మించారు. అలల కోతకు సముద్ర గర్భంలో కలిసిపోయిన ఉప్పాడ తీర ప్రాంతం మాయాపట్నం మత్స్యకారులకు 13 ఏళ్ల క్రితం సుబ్బంపేట సమీపంలో కొత్త మాయాపట్నం కాలనీ పేరిట పునరావాసం కల్పించారు. అక్కడ పవన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి రూ. 1.52 కోట్లతో కాలనీ మధ్య 1.5 కి.మీ. సీసీ రోడ్లు, 2.8 కిలోమీటర్ల డ్రెయినేజీ నిర్మించారు. కొత్తసూరాడపేట కాలనీలో రూ. 93 లక్షలు వెచ్చించి 1.6 కి.మీ. సిమెంటు రోడ్లు నిర్మించారు. యు.కొత్తపల్లి మండల పరిధిలోని అమరవిల్లి గ్రామం, రామన్నపాలెం బీచ్ రోడ్డు తుపాన్లు, భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఉప ముఖ్యమంత్రి చొరవతో రూ. 88 లక్షల వ్యయంతో ఈ రహదారి పునర్నిర్మాణం పూర్తయింది. 2 వేల మందికి ప్రయాణ సౌకర్యం ఏర్పడిన ఈ రోడ్డుతో బషీర్ బీబీ ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు సౌకర్యం ఏర్పడింది. అన్నదాతకు ప్రత్యేక స్థానం : అభివృద్ధికి దూరమైన ఎస్ఈజెడ్ పరిధిలోని ముమ్మడివారి పాడు గ్రామానికి రూ. 79.70 లక్షలతో శాశ్వత రహదారి సౌకర్యం కల్పించారు. పిఠాపురం, ఉప్పాడ ఆర్ అండ్ బీ రోడ్డు ఏడు సంవత్సరాల క్రితం పూర్తిగా దెబ్బతింది. గత ప్రభుత్వం ఆ రోడ్డు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో సుమారు 8 వేల మంది పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రూ. 1.22 కోట్ల ఉపాధి నిధులతో 3.17 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని పవన్ కల్యాణ్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ రోడ్డు విద్యార్థులు, రైతులతో పాటు రోజువారీ వ్యాపారాలు నిర్వహించుకునే వందలాది మంది ప్రయాణ కష్టాలు తీర్చింది. విబిజీరాంజీ నిధులతో చేపట్టిన పల్లెపండగ 2.0 కార్యక్రమంలో అన్నదాతకు ప్రత్యేక స్థానం కల్పించారు. రైతులు పండించిన సరుకును రవాణా చేసేందుకు వీలుగా పంట పొలాల మధ్య డొంక రోడ్ల నిర్మాణం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షలో భాగంగా కొత్త రోడ్ల నిర్మాణం, పాత రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై పవన్ అధికారులతో సమీక్షించారు. నిర్మాణం జాప్యం జరిగిన 70 కిలోమీటర్ల పెండింగ్ రోడ్లు నిర్ణీత గడువు లోపే పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



**అమరావతి, ఆగస్టు 6:** స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపనిచ్చారు. (గురువారం) కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేశ్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతా యని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేశ్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితలను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేశ్ వివరించారు.

## విశాఖపట్నం నుంచి కొత్త రైళ్ల కోసం ప్రతిపాదన

**విశాఖపట్నం, ఆగస్టు 06:** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు సిద్ధంగా ఉన్నామని దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సంజయ్ మాథుర్ స్పష్టం చేశారు. ఈ పుష్కరాలు నేపథ్యంలో మూడు రైల్వేస్టేషన్లు.. రాజమండ్రి, గోదావరి, కొవ్వూరు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గురువారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ రైల్వేస్టేషన్‌లో అదనంగా 6 నూతన ప్లాట్ ఫామ్‌లు, 6 కొత్త రైల్వే లైన్లు వస్తున్నాయని వివరించారు. నూతన ఎలక్ట్రానిక్ సిగ్నల్ వ్యవస్థ కూడా వస్తుందని వివరించారు. మరిన్ని కొత్త రైళ్లు విశాఖ నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. బళ్ళారి వైపు రైళ్లు పెంచుతున్నామని అన్నారు.
తిరుపతికి ట్రాఫిక్ అధికంగా ఉందన్నారు. విజయవాడలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని రైళ్లలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయితే విశాఖపట్నం నుంచి ఇప్పటికే అనేక కొత్త రైలు ప్రతిపాదన చేశామని ఆయన గుర్తు చేశారు. రైల్వే బోర్డు అంగీకరించిన తరవాత విశాఖ నుంచి పూర్తి షెడ్యూల్‌తో అవి నడుస్తాయని అన్నారు. కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ప్రభుత్వం నుంచి కొంత భూమి అవసరం అవుతుందని.. దీనిపై



కూటమి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. పలు వందేభారత్ రైళ్లు విశాఖపట్నం కూడా వస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే గోదావరి ఉప నదులపై బ్రిడ్జిల నిర్మాణాన్ని కొంత పూర్తి చేశామని వివరించారు. నరసాపురం- బెంగళూరు, తిరుపతి-విశాఖపట్నం రెగ్యులర్ ట్రైన్ చేస్తున్నామని చెప్పారు. విజయవాడ, గుంతకల్లు డివిజన్లతో చర్చలు జరిపామని అన్నారు. కృష్ణపట్నం పోర్ట్ ఉత్పతి పెరుగుతోందని వివరించారు. ఈ ఏడాది 108 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు వెళున్నామని దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సంజయ్ మాథుర్ వెల్లడించారు.

# మంత్రివర్గ సమావేశం - అమరావతిలోని ప్రాజెక్టులపై చర్చ

**అమరావతి :** సచివాలయంలో నేడు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సీఆర్డీఏ పరిధిలోని పలు కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభించనుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, దాదాపు 30కి పైగా అజెండా అంశాలను చర్చించి ఆమోదం తెలపనుంది. అమరావతి అభివృద్ధి, సీఆర్డీఏ ప్రతిపాదనలు, భూ సమీకరణ, ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన కీలక రాష్ట్ర నిర్ణయాలపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది. చర్చించే ముఖ్యమైన అంశాలు : రాజధాని అమరావతి అభివృద్ధి, కొత్త ప్రాజెక్టులు, భూ కేటాయింపులు, పలు సంక్షేమ, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. అమరావతి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులలో ఒకటైన 'అమరావతి ఐ' టెండర్లకు గతంలో బిడ్లు రాకపోవడంతో, తాజాగా మళ్లీ టెండర్లు పిలవాలని, గరిష్టంగా 10 ఎకరాల వరకు అదనపు భూమిని లీజు పద్ధతిలో కేటాయించేలా కొత్త ప్రతిపాదనను కేబినెట్ ముందుకు తెచ్చినట్లు సమాచారం. అమరావతి క్వాంటం వ్యాలీ కోసం రూ.1205 కోట్లతో 18 అంతస్తుల రెండు టవర్ల నిర్మాణ పనులను ఎల్



అండ్ టీ సంస్థకు అప్పగించేందుకు జ=ణాూకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. అసెంబ్లీ, హైకోర్టు భవనాల అదనపు డిజైన్లు, కన్సల్టెన్సీ పనుల కోసం ఫోస్టర్ ం పార్టనర్స్ కన్సార్టియంకు సవరించిన పరిపాలనా అనుమతులతో మొత్తం వ్యయాన్ని రూ.206.60 కోట్లకు పెంచే అంశంపై చర్చించనున్నారు. రాజధానిలో వివిధ సంస్థలకు భూముల కేటాయింపుపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సుల అమలుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. భూ సమీకరణ పై ప్రత్యేక దృష్టి : ల్యాండ్ పూలింగ్ రైతులకు వార్షిక యాన్యుటీ చెల్లింపుల కోసం ూబూఖీజూ నుంచి తీసుకున్న రూ.300 కోట్ల రుణానికి మంత్రివర్గ ఆమోదం కోరనున్నారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాద పరిష్కారంలో భాగంగా దేవాదాయ శాఖకు రూ.122.20 కోట్లు చెల్లించి, 244.39 ఎకరాల భూసమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనున్నారు. విశాఖ వెలంపేట స్లమ్ పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా 177 పేద కుటుంబాలకు అదే ప్రాంతంలో బహుళ అంతస్తుల గృహాలు నిర్మించే 28.44 కోట్ల ూ్రూ ప్రాజెక్టుకు ప్రత్యేక సడలింపులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాభివృద్ధిని వేగవంతం చేసేందుకు భీమవరం, మార్కాపురం, నంద్యాలలో కొత్త ఖణాల ఏర్పాటుతో పాటు కొన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పేర్లు, పరిధుల మార్పులు, విలీనాల ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనలో ఉన్నాయి. పాదచారుల భద్రతే లక్ష్యంగా 'పాదచారుల భద్రత విధానం--2026'ను తీసుకువస్తూ సురక్షిత ఫుట్‌పాత్‌లు, రోడ్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని నిర్ణయించనున్నట్లు సమాచారం. విద్యా, వైద్య, సేవా సంస్థలకు మున్సిపల్ భూముల లీజును 25 ఏళ్లకు మించి పునరుద్ధరించేలా చట్ట సవరణలకు కేబినెట్ ఆమోదం తెలపనున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ దిశా బిల్లు చట్ట సవరణపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చ జరగనుంది. అందులో భాగంగా చేపలు, రొయ్యల సాగు ఫారాలకు యూనిట్‌కు రూ.1.50 రాయితీపై, విద్యుత్ టారిఫ్‌ను 2026 జూన్ 1 నుంచి కొనసాగించే ప్రతిపాదనపై చర్చించనున్నారు.
అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణాల నిమిత్తం మోతడక గ్రామంలో 2,340 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ చేయడానికి, పల్నాడు జిల్లాలోని 244.39 ఎకరాల దేవాదాయ శాఖ ఇనామ్ భూములను జ=ణూ నిధులు 122 కోట్లతో సేకరించేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. రాజధానిలో 20 మెగావాట్ల డేటా సెంటర్లు, 20 ప్రాంతాల్లో 5+ సెల్ టవర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచేందుకు మంత్రివర్గం అంగీకారం తెలపనుంది. ూ్రూ మోడల్‌లో రోప్ వే ప్రాజెక్టుల నిర్వహణకు కన్సల్టెంట్‌ను ఆహ్వానించడంతో పాటు, వినోద పర్యాటక రంగం అభివృద్ధికి అమరావతిలో 'లండన్ ఐ' నమూనా నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అనుమతించనున్నారు. ఈ నెల మూడో నిర్వహణపై కూడా సమావేశంలో ప్రాథమికంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

# స్వయం ఏపీ' బ్రాండ్ -మార్కెట్‌లోకి 65 రకాల డ్వాక్రా ఉత్పత్తులు

**అమరావతి :** స్వయం ఏపీ' బ్రాండ్ కింద డ్వాక్రా మహిళలు తయారు చేసిన 60 నుంచి 65 రకాల ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిసున్నామని ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతుల అవకాశాల కోసం ఏపీఎన్ఆర్‌టీఎస్‌తో సమన్వయం చేసు కోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు "ఒక కుటుంబం - ఒక పారిశ్రా ఓకవేత్త" లక్ష్యానికి అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల మంది మహిళలతో వ్యాపార, పారిశ్రామిక



సంస్థలను వేగవంతంగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. స్త్రీనిధి యాప్‌తో అనుసంధానం: గ్రామీణ మహిళలు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లో లైవ్లీహుడ్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ డీపీఆర్ యాప్‌ను స్త్రీనిధి యాప్‌తో అనుసంధానించడంతో పాటు ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ రుణ సదుపాయాలను మరింత బలోపేతం చేయాలన్నారు. వివిధ బ్యాంకులు ఎస్‌హెచ్‌జీ రుణాలపై వసూలు చేసే ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్ ఛార్జీల మిన హాయింపుపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ కల్పించడానికి 'స్వయం ఏపీ' పేరుతో ప్రత్యేక బ్రాండ్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాటిని కాపాడేందుకే స్వయం ఏపీ బ్రాండ్?: మహిళాభ్యున్నతికి మెప్మా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి రుణం తీసుకుని పచ్చళ్లు, కారప్పొడులు, అల్పాహార పదార్థాలతో పాటు బేకరీ ఉత్పత్తులు, జనపనార, వస్త్ర సంచులు, కొవ్వొత్తులు, ఇస్తరాకులు, అగర్ బత్తీలు, ప్యాకింగ్ పెట్టెలు వంటివి తయారు చేస్తున్నారు. వీటి విక్రయానికి మార్కెటింగ్ పరంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం గతంలో మెప్మా బజార్లు, మార్టుల వంటివి నిర్వహించి సహకరించింది. ప్రస్తుతం 40 శాతం యూనిట్ల ఉత్పత్తుల . పదిం యూనిట్లు మూతపడే పరిస్థితి నెలకొంది.

# ఈనెల 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశా) షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నారు. గురువారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం లో అసెంబ్లీ సమావేశాల నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు కేబినెట్




ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం అనుమతి లేకుండా తీసుకొచ్చిన దిశా పోలీస్ స్టేషన్ల ఉపసంహరణకు, పాదచారుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది .